# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికం ఎంప్లాయిస్ -బి.ఎస్.ఎన్.ఎల్.

(గుర్తింపు పొందిన యూనియన్-రిజిష్టర్డ్ నెం. 4906)

## ఆంధ్రప్రదేశ్ సర్కిల్ యూనియన్ -విజయవాడ

సర్కులర్ నెం. 6/2018 తేది : 08-07-2018

**మెంబర్ షిప్ డ్రైవ్‌లో విజయవంతంగా పాల్గొనుచున్న జిల్లాకార్యదర్శిలకు, నాయకులకు, కార్యవర్గ సభ్యులకు క్రియాశీలక సభ్యులకు అందరికి విప్లవ అభినందనలు.**

**(1) 3వ వేతన సవరణ- ప్రస్తుత పరిస్థితి:-** ది: 01.01.2017 నుండి మనకు జరగవలసిన 3వ వతేతన సవరణ కొరకు మనము అనేక రూపములలో ఆందోళనలు నిర్వహించాము. ఎపుడు లేని విధముగా నేటి కేంద్రప్రభుత్వము విధించిన ఆంక్షల వలన అనేక మైన ఇబ్బందులు పడుచున్నాము. చివరకు ది: 23.02.2018 చలో సంచార భవన్ కార్యక్రమములో కార్మికులు వేలసంఖ్యలో పాల్గొనడము-అనూహ్యామైన రీతి విజయవంతము అగుటవలన పరిస్థితి ఆశాజనకముగా మారడం జరిగినది. ఫలితముగా డాట్‌తోను మరియు కేంద్రమంత్రివర్యులతోనూ చర్చలు జరిగి వేతన సవరణకు హామి ఇవ్వబడినది. ఇది పాక్షికముగా ఆల్ యూనియన్స్ మరియు అసోసియేషన్స్ సాధించిన విజయముగా చెప్పవచ్చును. తదనంతరము మార్చిలో డాట్ డి.పి.ఇ.కు లేఖ వ్రాయుట మరల డి.పి.ఇ. నుండి సమాధానము వచ్చుట మన అందరికి తెలిసిన విషయము.

**(ఎ) ప్రస్తుత పరిస్థితి:-** డాట్‌లోని ఆర్థిక విభాగము ద్వారా ఐదురకముల కొరీలు వేయబడి బి.ఎస్.ఎన్.ఎల్. కు వాపస్సు చేయబడినది. దానిని పరిశీలించుటకు మరియు డాట్‌కు సమాధానము ఇచ్చుటకు ఐదుగురు కార్పోరేటు ఆఫీసులోని జనరల్ మేనేజర్స్‌తో కమిటీ వేయబడెను మరియు జూలై నాల్గవ తేదీన చక్కటి సమాధానము ఇచ్చుట జరిగినది. మనకు తెలిసిన సమాచారమును అనుసరించి జులై నెల ఆఖరు నాటికి డాట్ ద్వారా క్యాబినేటు నోటు తయారు కాబడి కేంద్ర క్యాబినేట్‌కు వెళ్ళును అని తెలియచున్నది. నవంబరు-డిశంబరు నాటికి స్కేల్స్ అమలు అయ్యే అవకాశము కలదు. అంతియేగాని పి.ఆర్.సి. రాదు అనే ఎంప్లాయిస్ యూనియన్ చేసే దుష్ప్రచారము నమ్మవద్దు అని మనవి చేయుచున్నాము.

**(బి) బి.ఎస్.ఎన్.ఎల్. ఇచ్చిన రిప్లై వివరములు:-** 3వ వేతన సవరణ చేయుట వలన బి.ఎస్.ఎన్.ఎల్.పై పడు భారము / ఖర్చుల మొత్తం ది: 01.01.2017 నుండి 31.03.2019 వరకు రూ.6400 కోట్లుగా అంచనా వేయడమైనది.

(1) ది: 01.01.2017 నుండి ది: 31.03.2017 వరకు రూ. 700 కోట్లు

(2) ది: 01.04.2017 నుండి ది: 31.03.2018 వరకు రూ. 2800 కోట్లు

(3) ది: 01.04.2018 నుండి ది: 31.03.2019 వరకు రూ. 2900 కోట్లు.

**(2) జాయింటు కమిటీ - స్కేల్స్ :-**మొత్తం 13 మందితో మేనేజ్‌మెంట్ మరియు గుర్తింపు పొందిన యూనియన్స్ (స్టాఫ్‌సైడ్)తో 3వ వేతన సవరణ కు సంబంధించి 8.వ రౌండు చర్చల నిమిత్తం జాయింట్ కమిటీ వేయుట జరిగినది. దీనిలో మేనేజ్‌మెంట్ సైడు నుండి ఐదుగురు స్టాఫ్‌సైడ్ నుండి ఎనిమిది మంది ఉండుదురు. స్టాఫ్‌సైడ్ నుండి ఎంప్లాయీస్ యూనియన్ నుండి ఐదుగురు మన ఎన్.ఎఫ్.టి.ఇ. నుండి ముగ్గురు ఉండును. ఇది కాకుండా మన యూనియన్‌లో

*కంటిన్యూడ్......2...,*

క్యాలికట్‌లో వేయబడిన ఇంటర్నల్ వేతన కమిటీ చర్చలు కొనసాగించుట కొనసాగును. మన యూనియన్ నుండి ఎలయన్స్ పార్టనర్స్‌తో సంప్రదింపులు జరిపి కమిటీ మెంబర్స్‌ను నామినేట్ చేయవలసి యున్నది. ఈ లోపు ఇంటర్నల్ కమిటీతో చర్చలు జరగవలయును. మిగతా నాన్ రికగ్నైజ్డ్ యూనియన్స్‌తో కూడా సంప్రదింపులు జరిపి వారిని కూడా వేజ్ సంప్రదింపులలో భాగస్వామ్యులు చేయవలయును అనేది మన యూనియన్ అభిప్రాయము.

**స్కేల్స్:-** రెండవ వేతన సవరణలలో ఎంప్లాయీస్ యూనియన్ ద్వారా జరిగిన అన్యాయము, ద్రోహము ఇపుడు మనం సవరించవలసిన అవసరం ఎంతైన ఉన్నది. ముఖ్యముగా ఎన్.ఇ.1 నుండి ఎన్.ఇ.4 వరకు సంభవించిన స్టాగ్‌నేషన్స్ ఇపుడు టి.ఎం., టి.ఓ.ఎ. మరియు సీనియర్ టి.ఓ.ఎ.లకు కూడా వచ్చినవి. వాటిని సవరింవలసిన అవసరం ఎంతైన ఉన్నది. ముఖ్యముగా సీనియర్ టి.ఓ.ఏ.లకు చాలా అన్యాయం జరిగినది. రూ.7100-10100 (13600-25420) ఉన్న స్కేలును ప్రమోషన్ పొందిన తరువాత ఎన్.ఇ.8 రూ. 6550-9325 (12520-23440) తగ్గించటం జరిగినది. ఇంత నీతిమాలిన ప్రమోషన్ పాలసీ బహుశ దేశం మొత్తం మీద ఎవ్వరికి ఉండదు. ఇది ఎంప్లాయీస్ యూనియన్ బి.ఎస్.ఎన్.ఎల్. ఎంప్లాయిస్‌కి ఇచ్చిన బహుమతి. ముఖ్యముగా ఇది కా॥ పి.అశోక్‌బాబుగారి ఘనత. మాటలు చూస్తే కోటలు దాటతాయి చర్యలు చూస్తే ఎంప్లాయీస్‌కు తీవ్ర నష్టము జరిగించేవిగా ఉంటాయి అని కా॥అశోక్‌బాబు గార్ని చూచి నేర్చుకోవల్సి వచ్చుచున్నది అని గత అనుభవములు చెప్పుచున్నవి. కనుక ఈ సారి వేతన సవరణ ఏవిధముగా ఉండవలయునో బ్రాంచీల నుండి ప్రతిపాదనలు ఇచ్చినట్లు అయితే వాటిని అన్నింటిని క్రోడీకరించి మెమోరాండము రూపములో ఆల్‌ఇండియా యూనియన్‌కు ఇవ్వబడును అని తెలియజేయుచున్నాము. ఇంక్రిమెంటు రేటు మరియు ఇంక్రిమెంటు టైము (Date of Increment) కూడా ప్రతిపాదనలు ఇవ్వవలసినదిగా కోరుచున్నాము.

**(3) సర్కిల్ కార్యదర్శుల సమావేశములు -2019 ఎన్నికలు:-** భారతదేశంలోని 36 మంది సర్కిల్ కార్యదర్శిల సమావేశములు జూన్ 29, 30 తేదీలలో న్యూఢిల్లీ లోని డాక్ ఇంటర్నేషనల్ నందు జరిగినవి. 28 మంది సర్కిల్ కార్యదర్శులు హాజరైనారు. చర్చ అంతయు రాబోవు 2019 ఎన్నికల గురించి చాలా సీరియస్‌గా జరిగినది. 2019 ఎన్నికలు అంత శులభము కాదు అవి అందరు కార్యదర్శిలు చెప్పారు. కారణం రిటైర్ అగుచున్న వారు ఎక్కువ మంది మన యూనియన్ వారు, యువకులు వేరే యూనియన్‌లో ఉన్నారు. పదవీ విరమణకు దగ్గరగా ఉన్నవారు మన యూనియన్‌లో ఉన్నారు. మన ఎంప్లాయీస్ యూనియన్‌తో పెద్ద పోరాటమే చేయవలసి యున్నది. గత ఎన్నికలలో మనం చాలా తక్కువ మార్జిన్‌తో గుర్తింపు పొందియున్నాము. కావున ఈ సారి మనకు ప్రతి ఒక్క ఓటు చాలా ముఖ్యము. సర్కిల్ కార్యదర్శిల నుండి బ్రాంచి కార్యదర్శిల వరకు బ్రాంచీలకు మరియు ప్రతి మారుమూల ప్రాంతములకు కదలవలసి యున్నది. గతంలో ఎంప్లాయీస్ యూనియన్ 81,195 ఓట్లు - 49.56% మనకు 52,367 - 31.97% వచ్చినవి. అనగా తేడ 28,828 - 17.55% ఉన్నది. కావున అందరు గమనించవలయును అని కార్యదర్శుల సమావేశము అభిప్రాయబడినది. 2013 తరువాత మనం గుర్తింపులోకి వచ్చిన తరువాత మాత్రమే అనేకమైన విజయములు సాధించాము. అనేకమైన మార్పులు వచ్చినవి. వాటిని పాంప్లేట్సు రూపంలో మెంబర్స్ వద్దకు తీసుకొని వెళ్ళవలసిన అవసరం ఉన్నది. మనకు ఉన్న గుర్తింపును నిలబెట్టుకోవలసిన అవసరం ఉన్నది. వేజ్ రివిజన్ విషయంలో ప్రధానమంత్రి కార్యాలయముకు మొదలుకొని డాట్, డి.పి.ఇ. వద్దకు అనేకమైన ప్రయత్నములు చేసి యున్నాము. వాటిని సభ్యులకు వివరించ వలసియున్నది. పశ్చిమబెంగాల్, కలకత్తా టెలిఫోన్స్, అస్సాం, కేరళ, ఎన్.ఇ1, ఎన్.ఇ.2 లపై ప్రత్యేక దృష్టి పెట్టవలసి ఉన్నది అని అభిప్రాయపడుట జరిగినది. ఆంధ్ర సర్కిల్ పట్ల ఆల్ ఇండియా యూనియన్ సంతృప్తిని వ్యక్తపర్చెను.

*కంటిన్యూడ్......3...,*

**(4) సర్కిల్‌లో మన యూనియన్ పరిస్థితి :-** 2016 సం॥లో సంయుక్త ఆంధ్రప్రదేశ్ లో అప్పటికి మొత్తం స్టాఫ్ 19,018 మంది ఉండగా ఎంప్లాయీస్ యూనియన్‌కు 9,653(50.76%) ఓట్లు రాగా మన యూనియన్‌కు 6,354 (33.41%) ఓట్లు వచ్చినవి. అనగా తేడా 3,299 (17.33%) ప్రస్తుతము ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం స్టాఫ్ (సి&డి) 7,609 మంది ఉండగా ఎంప్లాయిస్ యూనియన్‌కు 4,567 మంది ఉండగా మన యూనియన్‌కు 2,756 మంది ఉన్నారు. తేడా 1,811 మాత్రం. ఎఫ్.ఎన్.టి.ఓ.కు 153, బి.టి.ఇ.యు-133, ఇవి కాక సింగిల్ మెంబర్‌షిప్ ఉన్న సేవ సభ్యులు 150 మంది. మనం మూడు జిల్లాలలో గెలిచాము, 2019 ఎన్నికలలో మరొక నాలుగు జిల్లాలలో గెలవగలము అని సర్కిల్ యూనియన్ భావించుచున్నది. మిగిలిన ఏడు జిల్లాలలో 10-20% వృద్ధి సాధించగలము అని భావించుచున్నాము. ఎస్.టి.ఆర్.లో 70 మంది మన వారు గలరు. 2016లో మన మెంబర్‌షిప్ 5,429 ఉండగా మనకు వచ్చిన ఓట్లు 6354 అనగా 925 ఓట్లు అదనముగా అనగా 17% ఎక్కువ వచ్చినవి. ప్రస్తుతము మనకు ఉన్న మెంబర్‌షిప్‌నుబట్టి 10-20% అధికముగా లెక్కించగా దాదాపు 3,600 ఓట్లు వచ్చే అవకాశము కలదు. మరి కొంచెము కష్టపడినచో 50-50 వచ్చుటకు 60% అవకాశములు కలవు. కావున సభ్యులు గమనించి మరింత శ్రమించగలరు అని భావించుచున్నాము.

**(5) జిల్లాలలో ఎల్.సి.యం.ల నిర్వహణ - పని తీరు:-** కొన్ని జిల్లాలలో ఎల్.సి.యం.లు ప్రారంభమయ్యి నిర్వహించబడుచున్నవి. కాని కొన్ని జిల్లాలలో అసలు ఎల్.సి.యం.లు ప్రారంభము కాలేదు, కొన్ని చోట్ల ప్రారంభము అయిననూ అనేక కారణముల వలన నిర్వహించబడుటలేదు. మన జిల్లా యూనియన్స్‌కు సంబంధించి ఐటమ్స్ ఎజెండా రాక ఇబ్బందిపడుచున్నారు. ఈ సమస్య దేశవ్యాప్తంగా ఉన్నది. దానికి ఒక పరిష్కారము కనుగొనవలసి ఉన్నది. తప్పనిసరిగా పరిష్కార మార్గం అనేది ఉంటుంది అని మనం లోనికి తీసుకోవలయును.

**(6) యూనియన్ చందా పెంపుదల :-** జూలై 2018నుండి మన యూనియన్ చందా రూ.25/-లు నుండి రూ.44/-లుగా మార్పు చేయబడినది. దానిలో ఆల్ ఇండియా యూనియన్‌కు రూ.14/-లు, సర్కిల్ యూనియన్‌కు రూ.15/-లు మరియు జిల్లా యూనియన్‌కు రూ.15/-లు పంపబడును.జిల్లా యూనియన్స్ వారికి వచ్చిన రూ.15/-ల నుండి రూ.5/-లు బ్రాంచీలకు ఇవ్వవలయును. ఈ మార్పు మార్చి నెలలో అమృతసర్‌లో జరిగిన ఆల్ ఇండియా మహా సభలలో తీసుకున్న నిర్ణయమును అనుసరించి చేయబడినది.

**(7) వేజ్ రివిజన్‌పై ఆందోళన కార్యక్రమము:-** 3వ వేతన సవరణ అమలుకు మనం అనేక రకములు అయిన ఆందోళన కార్యక్రమములు ఆల్ యూనియన్స్ & అసోసియేషన్స్ బేనరుపై నిర్వహించాము. ఇపుడు తుది అంశమునకు చేరుకున్నాము. ది:26.06.2018న మరియు ది:04.07.2018న సమావేశమై కేంద్ర యూనియన్స్ అండ్ అసోసియేషన్స్ పి.ఆర్.సి. సాధనకు ఈ క్రింది ఆందోళనకు పిలుపు ఇచ్చుట జరిగినది.

1. ది: 11.02.2018న ఆల్ ఇండియా, సర్కిల్ మరియు జిల్లాల సి.సి.ఎ. ఆఫీసుల వద్ద డిమాన్‌స్ట్రేషన్స్.

2. 2018 జూలై 24, 25 మరియు 26 తేదీలలో రిలే నిరాహార దీక్షలు-ఆల్ ఇండియా, సర్కిల్ మరియు జిల్లా స్థాయిలలో.

   జిల్లాలలో సి.పి.ఎ. ఆఫీసులు ఉండవు కనుక జి.యం. ఆఫీసులవద్ద పై కార్యక్రమములు నిర్వహించవలయును.

*కంటిన్యూడ్......4...,*

**డిమాండ్స్:-**

1. బి.ఎస్.ఎన్.ఎల్. ఎంప్లాయిస్‌కు 3వ వేతన సవరణ.
2. బి.ఎస్.ఎన్.ఎల్. పెన్షన్ కంట్రిబ్యూషన్ చేయు విషయంలో గవర్నమెంటు రూల్స్ అమలు చేయవలయును.
3. బి.ఎస్.ఎన్.ఎల్.కు 4-జి స్పెక్ట్రమ్ కేటాయించవలయును.
4. బి.ఎస్.ఎన్.ఎల్. పెన్షనర్స్ పెన్షన్ రివిజన్ చేయవలయును.

పై కార్యక్రమములు అన్ని జిల్లా కేంద్రములలో అమలు చేయవలసినదిగా కోరుచున్నాము.

**(8) జిల్లాలలో సమస్యలు - పరిస్థితులు :-** చాలా జిల్లాలలో సమస్యలు - పరిస్థితులు సామాన్యముగాయున్ననూ రెండు, మూడు జిల్లాలలో పరిస్థితులు కొంచెం భిన్నంగాను మరియు సీరియస్‌గాను ఉన్నవి. దానికి అనుగుణంగానే సర్కిల్ యూనియన్ స్పందించుచూ ఉన్నది. సర్కిల్ యూనియన్ తీవ్రము కృషి చేసిన ఫలితముగానే శ్రీకాకుళం జి.యం.ను మార్పించడం జరిగినది. జిల్లాలో సమస్యలు జిల్లాలోనే పరిష్కరించుకొనవలయును. అసమాన పరిస్థితులు తల ఎత్తినపుడు మాత్రమే సిర్కిల్ యూనియన్ కలుగ చేసుకొనుచు అని తెలియపర్చుచున్నాము.

**(9) బి.ఎస్.ఎన్.ఎల్. పరిస్థితులు-జీతాలు:-** బి.ఎస్.ఎన్.ఎల్. ఆర్థిక పరిస్థితులు అంత ఆశాజనకంగా లేదు. రెవిన్యూ కలక్షన్స్, క్యాష్ ఫ్లో తగ్గుచున్నది. మార్కెటింగు ప్రక్రియలు వేగవంతం చేయవలసిన పరిస్థితులు అనివార్యంగా కనుపించుచున్నవి. ఉద్యోగస్తులు తమ తమ కార్యాలయములకు పరిమితం కాకుండ, కార్యాలయములు వదిలి మార్కెటింగుకు వెళ్ళవలసిన పరిస్థితులు ఉత్పన్నమైనవి. ఎంప్లాయిస్ అందరూ టీమ్‌లుగా ఏర్పడి బి.ఎస్.ఎన్.ఎల్. ఉత్పత్తులు మార్కెట్టులోనికి తీసుకువెళ్ళవలసిన పరిస్థితులు. అన్ని తరగతుల ఉద్యోగులు దీనిలో భాగస్వామ్యంగా ఉండవలయును.

**(10) ఎలక్షన్ మెటీరియల్:-** 2016 సం॥ము ఎలక్షన్స్‌లో సాధ్యమైనంత ఎక్కువ మెటీరియల్ జిల్లాలకు సర్కిల్ యూనియన్ సప్లయి చేసినది. మెటీరియల్ కొరకు ఎక్కువ వ్యయం వెచ్చించాము. 2019 ఎన్నికలను, జిల్లాలలో పరిస్థితుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా కార్యదర్శులు తమ సూచనలు చేయవలసినదిగా కోరుచున్నాము.

**(11) బ్రాంచీల పర్యటనలు :-** జిల్లా కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు వీలయినంతవరకుబ్రాంచీలు పర్యటనలు చేసి, మెంబర్స్‌తో మమేకమై ముందుకు సాగవలసినదిగా కోరుచున్నాము. మహా సభలు, పెద్ద పెద్ద మీటింగులు కంటే మెంబర్ టు మెంబరు సంఘీభావము, మైత్రీ భావముతో ముందుకు సాగవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

**(12) మెంబర్‌షిప్ డ్రైవ్ :-** మెంబర్‌షిప్ డ్రైవ్ 2018 జూలై 15వ తేదీ వరకు కొనసాగును అనే విషయం అందరికీ తెలియును. వీలయినంత ఎక్కువ మంది క్రొత్త మెంబర్స్‌ను మన యూనియన్‌లో చేర్పించుటకు కృషి చేయవలసినదిగా కోరుచున్నాము.

**(12) ముగింపు :-** ఈ సమీక్షా కాలంలో సర్కిల్ కార్యవర్గం తన బాధ్యతలు నిర్వహించుటకు అన్ని విధముల సహకరించిన సభ్యులకు, కార్యకర్తలకు, నాయకులకు అందరికి హృదయపూర్వక ధన్యవాదములు. ముఖ్యముగా సర్కిల్ కార్యదర్శి సెలవు కాలంలో సర్కిల్ కార్యదర్శి విధులు నిర్వహించిన సహాయ కార్యదర్శి కా॥ కె.పూర్ణచంద్రరావుగారికి మరియు సహకరించిన జిల్లా కార్యదర్శులు అందరికి పేరు పేరున ధన్యవాదములు తెలియజేయుచున్నాను.

ధన్యవాదములతో....,

**ఇట్లు,**
**భవదీయుడు,**

**(సి.హెచ్. చంద్రశేఖరరావు),**
**సర్కిల్ కార్యదర్శి.**